# పత్రికా ప్రకటన

## కురుసురకు మరింత మెరుగులు

వీఎంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు,

వీఎంఆర్డీఏ, సెప్టెంబర్ 17: వీఎంఆర్డీఏ ఆద్వర్యంలో బీచ్ రోడ్ లో ఉన్న కురుసుర సబ్మెరైన్ ను సందర్శకులకు ఆకట్టుకునేలా మరిన్ని మెరుగులు దిద్ధాలని వీఎంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు అధికారులకు సూచించారు. మంగళవారం వీఎంఆర్డీఏ కార్యాలయంలో కురుసుర సబ్మెరైన్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 4 న నావి డే జరుపుతున్నందున కురుసురకు రంగులు వేయించాలని నావి అధికారులు కోరారు. అదేవిధంగా మార్చ్ లో 41 దేశాలతో కూడిన మిలాన్-2020 సమ్మిట్ జరగనున్నందున అందుకు తగ్గట్టుగా సుందరీకరణ జరపాలని కోరారు. కమిషనర్ పి. కోటేశ్వర రావు స్పందిస్తూ రెండు రోజుల్లో కురుసురను సందర్శించి ఏమేమి పనులు చేపట్టాలో నిర్ణయిస్తామని తెలిపారు . కురుసుర వెలుపల మార్గంలో 32 ఇంచిల టెలివిజన్ ను ఏర్పాటు చేసి కురుసుర చరిత్రను సూక్ష్మ చలనచిత్రం ద్వారా వివరించేలా ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని ఇంజినీర్లకు సూచించారు. సందర్శకుల కోసం సెల్ఫీ పాయింట్లు ను కూడా 3 చోట్ల ఏర్పాటు చేసి మార్కింగ్ కూడా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్.ఇ. రామ్మోహన్ ,ఇఇ లు మధుసూదన్ , సోమశేఖర్, క్యురేటర్ ఫణిరాజు తదితరులు పాల్గొన్నారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ